
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :209 పేజీలు 8 వెల : 5 గురువారం 10 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
టారిఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి



అమరావతి: రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ పక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా పక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి మిగతా 2లో

## మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

నకిలీ బ్రాండ్లతో సొంత వ్యాపారానికి తెర

గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం

ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర



2లో..



2లో..

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు

ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మోహరింపు

ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్

# జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా

విశాఖపట్టణం:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా



సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది..

కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది..

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు

తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం

ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా

బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ



ముంబై: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించి నట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దు బాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయి ంచినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతా లు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసి కంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8 శాతం, 4.4శాతం నమోదయ్యే అవకా శాలు ఉన్నాయి.

# వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

## కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్:జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు..

కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి

## డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



విశాఖపట్టణం:విశాఖపట్నం పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యునైటెడ్ ఫోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపాలని, రీటెండర్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పటల్ ను అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన నిపుణులైన డాక్టర్లు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ లో బాలుడు చనిపోయిన సంఘటన, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని ఆరోపించారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులపై అజమాయిషీ ని ప్రైవేట్ వారికి అప్పగిస్తే, ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని ఆయన గుర్తు చేశారు.కనుక పోర్ట్ ఆస్తులను ప్రైవేటు- వారికి ఇవ్వరాదన్నారు. రీటెండర్ పక్రియ వెనక్కి తీసుకోని ఎడల ఈనెల 21న మరోసారి పోర్ట్ ఎటబి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, కార్యదర్శి బి.జగన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, విడి ఎల్ బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సత్యనారాయణ బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రష్యా తరపున యుద్ధంలో చైనీయులు..

# ఉక్రెయిన్ ఆరోపణ



ఇంటరన్నెట్‌డెస్క్:ఉక్రెయిన్- రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కీవ్‌తో మాస్కో చేస్తున్న పోరాటంలో చైనా పౌరులు కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈమేరకు ఆరోపణలు చేశారు. తమ బలగాలు ఇద్దరు చైనీయులను అదుపులోకి తీసుకున్నాయని ఓ వీడియోలో ఆయన పేర్కొన్నారు. రష్యా సైన్యంతో కలిసి పోరాడుతున్న ఇద్దరు చైనీయులను డోనెట్స్క్ ప్రాంతంలో తమ దళాలు బంధించాయని జెలెన్‌స్కీ తెలిపారు. వారి వీడియోలను తమ వాళ్లు చిత్రీకరించారని వెల్లడించారు. వారి వ్యక్తిగత డేటా, బ్యాంకు కార్డులతో సహా ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. తమ దళాలు మొత్తం ఆరుగురు చైనీయులతో పోరాడగా.. ఇద్దరిని బంధించారన్నారు. రష్యా సైన్యంలో చైనీయుల సంఖ్య మరింతమంది ఉన్నారనే సమాచారం తమకు ఉందన్నారు. దీంతో యుద్ధాన్ని ముగించాలనే ఉద్దేశం అధ్యక్షుడు పుతిన్ కు లేదని స్పష్టమవుతోందన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునే దేశాలు దీనిపై స్పందించాలన్నారు. ఈ పౌరులను చైనా ప్రభుత్వం పంపించి ఉండదని, వారే రష్యా దళాలతో ఒప్పందం కుదుర్చుకుని ఉండవచ్చని ఉక్రెయిన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణలపై డ్రాగన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, దీనిపై చైనా తప్పక వివరణ ఇవ్వాలని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రి సైబిగా పేర్కొన్నారు. తాజా ఘటనపై అమెరికా స్పందించింది. ఇది తమను కలవరపాటుకి గురిచేసిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ పేర్కొన్నారు. కీవ్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు చైనా మద్దతు ఉందనేది దీనిద్వారా తెలుస్తోందన్నారు. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో భాగంగా రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా భారీసంఖ్యలో సంప్రదాయ ఆయుధాలను, 10-

ఉదయం

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం



హైదరాబాద్: నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు-గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు-చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్పు

తిరుపతి:గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం

చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

హైదరాబాద్: పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్ఛే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.




# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన



ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు

పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ-(ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు..

బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు.

ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది.

# 'పి4'తో రాజకీయ లబ్ది ఉంటుందా...!?




ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఎక్కడికి వెళ్లినా 'పి4' (పబ్లిక్, ప్రవేట్, ప్రజలభాగస్వామ్యం) గురించి ఘనంగా చెబుతున్నారు. సమాజంలో పేదలు లేకుండా చేయడమే తన జీవిత ఆశయమని..ఈ పథకాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెలుగు సంవత్సరాది అయిన 'ఉగాది' నుంచి లాంఛనంగా ప్రారంభించింది. రాష్ట్రంలో పేదరికం లేకుండా నిర్మూలించడమే ఈ పథకం యొక్క లక్ష్యం. ఈ పథకం ద్వారా సమాజంలోని ఉన్నత స్థాయిలో ఉన్న 10శాతం సంపన్నులు (మార్గదర్శకులు) సమాజంలోని దిగువ 20శాతం పేద కుటుంబాలను (బంగారు కుటుంబం) దత్తత తీసుకుని, వారికి మార్గదర్శకత్వం మరియు ఆర్థిక సహాయం అందించి వారిని పేదరికం నుంచి బయటకు తెస్తారు. ఇది స్థూలంగా 'పి4' గురించి. అయితే ఈ కార్యక్రమానికి 'చంద్రబాబు' కోరుకున్న విధంగా స్పందన వస్తోంది. కొందరు సంపన్నులు ఇప్పుడిప్పుడే 'చంద్రబాబు' పిలుపుకు స్పందిస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూర్చాలని ఆయన భావిస్తున్నారు. అంటే దాదాపు ఒక కోటి మందిపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేయవచ్చు. ఈ పథకం ద్వారా నిరుపేదల్కైన వారే లబ్ది పొందుతారు. ఇప్పటికే..ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకుంటోంది. అయితే..ఇప్పుడు తెస్తోన్న 'పి4'తో వారికి మరింత మేలు జరుగుతోంది. పేదరికంలో మగ్గుతోన్న వారికి ఇది అదనపు సహాయం అన్నమాట. దీని ద్వారా పేదల బతుకుల్లో వెలుగు నింపే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే..ఇది ఎంత వరకు విజయవంతం అవుతుందో..చెప్పలేం. అయితే దీన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' గొప్పపట్టుదలతో ఉన్నారు. దీని కోసం రాష్ట్ర స్థాయి సొసైటీని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దీనికి స్వయంగా ముఖ్యమంత్రే ఛైర్‌పర్సన్‌గా ఉండబోతున్నారు. ఉపముఖ్యమంత్రి 'పవన్‌కళ్యాణ్' వైస్ ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. జిల్లా స్థాయిలో మంత్రి ఛైర్‌పర్సన్‌గా, నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యే ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.

### రాజకీయలబ్ది పొందుతారా..?

పటిష్టంగా 'పి4' అమలు చేయడానికి ఆయన చేయవలిసినదంతా ఒక పద్దతి ప్రకారం చేసుకుంటూ పోతున్నారు. అయితే..ఆయన అనుకున్నట్లు వచ్చే నాలుగేళ్లలో ఇది సమగ్రంగా అమలు అయితే..ఆయన పార్టీకి లేదా కూటమికి రాజకీయంగా ఇది లబ్ది చేకూరుస్తుందా..? అంటే చెప్పడం కష్టమే. 'ఆంధ్రప్రదేశ్'లో ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా విడిపోయారు. వ్యక్తిగతంగా లబ్ది చేకూర్చినా..కొందరు తమ కులానికి, మతానికి, ప్రాంతానికే ప్రాధాన్యత ఇస్తారు తప్ప..తమకు మేలు చేసినవారిని రాజకీయంగా అంతగా ఆదరించరు. దీనికి స్పష్టమైన రుజువులు కూడా ఉన్నాయి. 2014 ఎన్నికల తరువాత 'టిడిపి' ప్రభుత్వం రాజధానిని 'అమరావతి'లో ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు బ్రహ్మాండమైన ఆర్థిక లబ్ది చేకూర్చింది. అప్పటి వరకూ అక్కడ నామమాత్రంగా ఉన్న భూములు ధరలు ఒక్కసారిగా ఆకాశానంటాయి. లక్షల్లో ఉన్న భూముల విలువలు కోట్లకు చేరి..ఆ ప్రాంతంలో ఉన్నవారంతా..కోటీశ్వర్లు అయ్యారు. ఇందుకు భూములు లేని వారు మినహాయింపు. అయితే..రాజధాని వల్ల ఆ ప్రాంతంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగానో..పరోక్షంగానో లాభమే తప్ప నష్టం జరగలేదు. అయితే..ఇలా లబ్దిపొందిన వారు..2019 ఎన్నికల్లో లబ్ది చేకూర్చిన 'టిడిపి'ని ఘోరంగా ఓడించారు. రాజధాని ప్రాంతమైన 'మంగళగిరి'లో టిడిపి అధినేత 'చంద్రబాబునాయుడు' తనయుడు 'లోకేష్' ఓడిపోయారు. ఆయనే కాదు..ఆ ప్రాంతంలో ఆయన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఓడిపోయారు.తాము ఆ ప్రాంతానికి ఎంత మేలు చేసినా..తాము మాత్రం కులం, మతం, ప్రాంతాన్నే చూస్తామని ఓటర్లు...తేల్చి చెప్పారు. ఇదే కాదు..గతంలో..'చంద్రబాబు' ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేశారు. కానీ..2004 ఎన్నికల్లో ఆయన పార్టీకి గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో కేవలం ఒక్క సీటు మాత్రమే వచ్చింది. అంత అభివృద్ధి చేసినా..ప్రజలు రాజకీయంగా ఆయనకు లబ్ది చేకూర్చలేదు. తాను రాజకీయాలను పట్టించుకోనని 'చంద్రబాబు' చెబుతుంటారు. కానీ..ప్రజలకు మేలు చేయాలంటే..రాజకీయంగా బలంగా ఉంటేనే అది సాధ్యమవుతుంది. ఇప్పుడు ఆయన 'పి4'తో పేదల బతుకు మారుస్తానని చెబుతున్నారు. ఆయన్కైతే..ఆ పని ఖచ్చితంగా చేస్తారు. దీనిలో రెండో మాటకే తావు లేదు. అయితే..లబ్ది పొందిన వారు..ఆయనను గుర్తిస్తారా..? లేదా..? అనేది భవిష్యత్తులోనే తేలుతుంది.

# పిల్లల పై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యం

**జి.హెచ్.ఎఫ్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్**

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



పిల్లల భవిష్యత్తు, సురక్షితం మరియు సమగ్రమైన అభివృద్ధి కోసం తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పర్యవేక్షణ వలన పిల్లలను ప్రమాదాల నుండి కాపాడటం,వారు ఎక్కడ ఉన్నారో,ఎవరితో ఉన్నారో తెలుసుకోవడం ద్వారా వారి భద్రతను నిర్ధారించవచ్చునని తెలిపారు. పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా వారు మంచి నిర్ణయాలు తీసుకునేలా మరియు బాధ్యతాయుతంగా ఉండేలా ప్రోత్సహించవచ్చుని తెలిపారు. పిల్లలకు సరైన నియమాలు మరియు పరిమితులు విధించడం ద్వారా వారు బాధ్యతాయుతంగా మరియు క్రమశిక్షణతో ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. పిల్లలు చూసే, ఆడే మరియు ఉపయోగించే మీడియాను అంటే సెల్ ఫోన్ పర్యవేక్షించడం ద్వారా వారు మంచి మరియు తగిన కంటెంట్‌కు మాత్రమే పరిమితం అయ్యేలా చూసుకోవచ్చునని పిల్లలు ఎవరితో సమయం గడుపుతున్నారో తెలుసుకోవడం ద్వారా వారు మంచి స్నేహితులతో మాత్రమే సంబంధాలు కలిగి ఉండేలా చూసుకోవచ్చునని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పర్యవేక్షణ ద్వారా వారు బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండేలా చూసుకోవచ్చునని మీ పిల్లలతో ఓపెన్ గా మరియు నిజాయితీగా మాట్లాడండి వారు ఎదుర్కొనే సమస్యలను మరియు వారి ఆలోచనలను తెలుసుకోండం ద్వారా పిల్లలను ఆత్మహత్యల నుండి కాపాడుకోవచ్చునని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటీ సభ్యులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు పరిశీలించిన బద్వేలు ఆర్డిఓ చంద్ర మోహన్ రెవెన్యూ సిబ్బంది

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



గోపవరం మండలం పి పి కుంట కుంట సమీపంలో నిరుపేదలైన వారు గుడిసెలు వేసుకుని నివాసం చేస్తున్న పరిసరాలను పరిశీలించిన బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్. కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మంగళవారం గోపవరం మండలం పి పి కుంట సమీపంలో నిరుపేదలైన వారు పురుషులు వేసుకొని నివాసమిస్తూ చేస్తున్నారు.

అర్హులు ఎంతమంది ఉన్నారు వారిని పరిశీలించడానికి గోపవరం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి. రెవెన్యూ సిబ్బంది. బద్వేల్ రెవెన్యూ డివిజనధికారి చంద్రమోహన్ సిబ్బంది. పరిశీలించి. అక్కడ నివాసం చేస్తున్న నిరుపేదలను వాళ్ల భాగు క్షమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు మాకు నీళ్లు మరియు కరెంటు రోడ్లు వేపించాలని ఆర్డిఓ ను అడగడం జరిగింది.

# లింగనేని దొడ్డిలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

**కరువు నేలకు ఆపన్నహస్తం అందించిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. రామాంజినేయులు.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామంలో స్థానికంగా ఉన్న ఆర్డిటి స్కూల్ నందు స్కూల్ సిబిటి వీరాంజినేయులు ఆధ్వర్యంలో గ్రామ సిడీసి సభ్యులు రామాంజినేయులు నేతృత్వంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహకులు కీర్తి శేషులు దివంగత మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సిడిసి సభ్యులు రామాంజినేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ,ఈ ప్రాంతంలోని ప్రజలకు వర్షాలు లేక పంటలు పండక ఈ ప్రాంతపు ప్రజలను కరువు నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ఇలాంటి కరువు నేలకు ఎక్కడో విదేశాల్లోని నుంచి వచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కరువు నేల ప్రజలకు అపన్నహస్తం అందించిన మహనీయుడు స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని, ఆయన ఆద్వర్యంలో ఆర్డీటి సంస్థను నెలకొల్పి పేద ప్రజల అభ్యున్నతికి పేద ప్రజల పిల్లల అభివృద్ధికి కృషి చేసి అట్టడుగున ఉన్న వర్గాల వారికి ఉచితంగా ఇళ్లు నిర్మించి,ఉచితంగా భూమి డెవలప్మెంట్ పనులు నిర్వహించి,పేద ప్రజల పిల్లల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించి ఆర్డిటీ సంస్థ ద్వారా మంచి మంచి చదువులు చదివించి పేద పిల్లల అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప మేధావి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని,ఆయన చేసిన మేలు వలనే పేద ప్రజలు మంచి అభివృద్ధిలో కొనసాగుతున్నారని ఆయన పేదలకు చేసిన సేవలు ఎన్నటికీ వరువబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగనేనిదొడ్డి ఆర్డిటీ సిడిసి సభ్యులు రవి,రాజు,పుల్లయ్య, సురేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రిని కలసిన సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం వచ్చిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ప్రాంతంలో ఉన్నటువంటి పురాతన, నూతన దేవాలయాలు అభివృద్ధి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.. ఆయన సానుకూలంగా స్పందించి బద్వేల్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం ప్రారంభం:

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**అదిలాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎలాంటి సమస్యలు ఉన్న సమాచారం అందించాలన్న వాట్సప్ ద్వారా సంప్రదించండి

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్ 8712659973

ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలైనా, సంఘ వ్యతిరేక కార్యకలాపాలైనా సమాచారం అందించవచ్చు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

నేరుగా ఫిర్యాదు చేయలేనివారు, సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు వాట్సప్ మెసేజ్ రూపంలో ఫిర్యాదు.

సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ ఫోన్ వినియోగం యువత చేతుల్లోకి మరింత అందుబాటులోకి రావడం వల్ల, జిల్లా అధికారులను సులువుగా సంప్రదించాలని వినుత్త ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలకు మరింత చేరువ కావాలని ఉద్దేశంతో మెసేజ్ యువర్ ఎస్పి పేరుతో నూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ నే ధ్యేయంగా, జిల్లా ప్రజలకు మరింత వేగవంతమైన పారదర్శకమైన సేవలను అందించాలని ఈ మెసేజ్ యువర్ ఎస్పి. కార్యక్రమం. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు, సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలు, ఎలాంటి సమస్యలున్న, ఎలాంటి సమాచారాన్ని అందించాలన్న జిల్లా ఎస్పీ నేరుగా సమాచారాన్ని అందించవచ్చు. సమాచారాన్ని అందించవలసిన పద్ధతి మీ వాట్సాప్ ద్వారా జిల్లా పోలీసు వాట్సప్ నంబర్ 8712659973 కు సంప్రదించాలని తెలియజేశారు. సమస్యల పై పూర్తి వివరాలను రాసి వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. లేదా జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన సంఘవిద్రోహ కార్యకలాపాలు నిర్వహించిన సమాచారం మీకు అందించాలనిపిస్తే ఈ నెంబర్ కి వాట్సాప్ ద్వారా మెసేజ్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. వేగవంతమైన పరిష్కారాల కోసం ఈ వాట్సాప్ సేవలు తన పర్యవేక్షణలోనే ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, ఏప్రిల్ 09**



: సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ లో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమంలో నిర్వహించారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిశీలించారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రతి సమస్య ను సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు.

# ఊపిరితిత్తుల దగ్గర పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై పరీక్షలు

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి కోసిగి :-**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్ లోని ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్ళిన శ్రీ పవన్ కల్యాణ్ గారు నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. మార్క్ ను చూసి చేతులు, కాళ్ళకు కాలిన గాయాలు కావడంతోపాటు ఊపిరితిత్తులకు పొగ చూరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడారు. మార్క్ కోలుకొంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని తెలియచేశారు. భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయం అత్యవసర వార్డు నుంచి గదికి తీసుకువచ్చారు. మరో మూడు రోజులపాటు వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు తెలియచేశారు. జనసేన అధినేత చిన్న కుమారుడైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వీరారెడ్డి జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

# ముస్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాయచోటి, ఏప్రిల్ 9:(ఉదయం ప్రతినిధి)**




రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులు 21, లక్షలతో కొనుగోలు చేసిన 6 చెత్త సేకరణ ఆటోలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సమక్షంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూగతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు.

చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఆకేపాటి విక్రమ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. అన్నమయ్య జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు, భూ దోపిడీలతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చాలావరకు సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఏ ఒక్కరు భూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి మండలంలోని సిబ్యాల గ్రామం, పాతఅనుమ్ పల్లి లోని శ్రీరాములగుడిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు

. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి పట్టణం, గాలివీడు రింగ్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన శేఖర్ కేఫ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ కేఫ్ నిర్వాహకులు మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. చెత్త సేకరణ ఆటోలను పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# యువకులు క్రీడల్లో రాణించాలి

**కౌతాళం ఉదయం న్యూస్ :**



యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడల్లో ఆడటం ఆరోగ్యంగా ఉంటారని క్రీడలో రాణించి రాష్ట్రస్థాయిలో గ్రామ పేరును తీసుకురావాలనికోరారు.

శ్రీ రామనవమి సందర్భంగా మండలంలోని బదినేహాల్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి, సులేకేరి గ్రామ సమీపంలో వెలసిన శ్రీబుడుముల దొడ్డి ఆంజనేయ స్వామి రథోత్సవం సోమవారం వైభవంగా సాగింది. గ్రామ జాతర రథోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం జరిగింది. 15 రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. దాదాపు 40 టీంలు పాల్గొనగా అంతిమంగా బదినెహాల్ జట్టు మొదటి స్థానం గెలుపొందారు. రెండో స్థానం విజేతగా బల్లకల్ జట్టు గెలుపొందింది. బదినెహాల్ మొదటి విజేతకు విరుపాక్షి రెడ్డి తరఫున 30000 బహుమతి ఇవ్వడం జరిగింది. బల్లెకల్ జట్టుకు రెండవ బహుమతి తరపున 20వేల రూపాయలు బి. నాగేష్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరుపక్షి రెడ్డి, నాకేష్ రెడ్డి, సాయి రూథిక్ రెడ్డి, ప్రసన్న రెడ్డి, వినోద్ రెడ్డి, బదినెహాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మట్టి తో తాత్కాలిక పరిష్కారం చేయాలి

**వనపర్తి**

పట్టణం 22 వ వార్డు గణేష్ నగర్ లో మురికి కాలువలు రోడ్డు కు ఎత్తుగా, అడ్డంగా వేయడం తో 4 నెలలుగా ప్రజలు తమ ఇళ్ల లోకి వెళ్ళటానికి నరకయాతన పడుతున్నారు. రోడ్డు కి అడ్డంగా, ఎత్తుగా ఉన్న మురికి కాలువల పొంటి ప్రజలు తమ ఇల్లలోకి నడుచుకుంటూ వెళ్తు చిన్న పిల్లలు, ముసలివాళ్ళు కిందపడి గాయలాపాలు అయ్యారు అని మెకానిక్ శ్రీను అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు రోడ్లు వేయాలి, అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా మట్టి తో తాత్కాలిక పరిష్కారం చేయాలి అని, రోడ్డు కి ఇరువైపుల మురికి కాలువలు ఏర్పాటు చేయాలి అని మెకానిక్ శ్రీను అన్నారు. ఉగాది పండుగ పూట ఇదే మురికి కాలువ దగ్గర క్రిందా పడ్డ మహిళను పలకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మెకానిక్ శ్రీను తో పాటు వాజీద్ అలీఖాన్,పుంజాల శ్రీనివాసులు న్యాయవాది,బాలమియా, మన్యం,ఆంజనేయులు, శ్రీధర్,వెంకటేష్,మరియు 22వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

# కొమురవెల్లి ఆలయంలో ఆన్ లైన్ సేవలకు మోక్షమెప్పుడు.?

కొమురవెల్లి ప్రతినిధి, ఉదయం న్యూస్



కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ఇప్పటికీ కౌంటర్లలోనే టికెట్ల అమ్మకాలుఆన్లైన్ సౌకర్యాల కల్పనపై ఆఫీసర్ల నిరాసక్తతఇబ్బందిపడుతున్న దూరప్రాంతాల భక్తులు.
సిద్దిపేట.. కొమురవెల్లి కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులకు ఆన్ లైన్ సేవలు అందడం లేదు. ఈ విషయంలో పాలకమండలి, అధికారులు ఆసక్తి చూపించడం లేదు. ఏటా దాదాపు రూ.20 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నా మల్లన్న ఆలయంలో పట్నాలు, కల్యాణం, ఒడిబియ్యం, అభిషేకం, రుద్రాభిషేకం, అర్చన వంటి సేవలకు ఇప్పటికి కౌంటర్లలోనే టికెట్లు పొందాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర , ఛత్తీస్గఢ్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు కొమురవెల్లి మల్లన్న స్వామి దర్శనానికి వస్తుంటారు.
వీరందరూ క్షేత్రానికి వచ్చిన తర్వాతనే వివిధ రకాల సేవల కోసం కౌంటర్లలో టికెట్లు కొనుగోలు చేస్తారు. రాష్ట్రంలోని పలు ఆలయాల్లో ఈ హుండీలు ఏర్పాటు చేస్తుంటే కొమురవెల్లిలో మాత్రం నెట్వర్క్ సమస్య ఉందని పట్టించుకోవడం లేదు. కొంతకాలం కింద టికెట్ల విక్రయాల కోసం స్వైపింగ్ మిషన్లు వచ్చినా నెట్ వర్క్ సమస్య ఉందని వాటిని వెనక్కి పంపించారు. ఆన్ లైన్ సేవలు అందుబాటులో లేక పోవడంతో టికెట్లను రీసైక్లింగ్ చేస్తున్న ఉదంతాలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. వారం రోజుల కింద దర్శన టికెట్లను రీసైక్లింగ్ చేస్తూ ఇద్దరు ఆలయ ఉద్యోగుల మధ్య గొడవ జరగడంతో విషయం బయటికి వచ్చింది.

**ఆన్ లైన్ తో పారదర్శకత:**

ఆన్ లైన్ సేవల వల్ల పారదర్శకతకు అవకాశం ఏర్పడడంతో పాటు దూర ప్రాంతాల్లోని భక్తులు సులభంగా సేవలు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంటే భక్తులు ముందుగానే తమ స్లాట్లను బుక్ చేసుకోవడం తో పాటు ఇతర సేవలకు సంబంధించి టికెట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం చేసుకొని వెళ్తారు. ఇప్పటికీ ఆలయ సమీపంలోని 3 కౌంటర్లలో వివిధ సేవలకు సంబంధించి టికెట్లు కొనుగోలు చేయాలి. ఆన్ లైన్ సేవలు అందుబాటులో లేకపోవడం తో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు సేవల విషయంలో ఇబ్బందులు ఎదురవుతుండగా కొన్ని సందర్భాల్లో మోసాలు జరుగుతున్నాయి.

**జాతర సమయంలో నెట్ వర్క్ సమస్య:**

నెట్ వర్క్ సమస్య పేరిట ఆన్ లైన్ సేవల విషయంలో అధికారులు దాటవేత ధోరణిని అవలంబిస్తున్నారు. మూడు నెలల జాతర సమయంలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. జాతర సమయంలో లక్షల సంఖ్యలో భక్తులు రావడంతో నెట్ వర్క్ సమస్య ఏర్పడుతున్నా దీని పరిష్కారం దిశగా అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో హుండీ నుంచి డబ్బులు బయటికి రావడం,
కొందరు చేతివాటాన్ని ప్రదర్శించిన ఉదంతాలు ఉన్నా ఇప్పటికీ ఈ హుండీ ఏర్పాటుచేయడం లేదు.

**ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి తెస్తాం:**

కొమురవెల్లి ఆలయంలో ఆన్ లైన్ సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. జాతర సమయంలో ఇంటర్ నెట్ సమస్యల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్న మాట వాస్తవమే. నెట్ వర్క్ సమస్యలను పరిష్కరించి ఈ హుండీలను ఏర్పాటు చేస్తాం. సాంకేతిక కారణాలతో స్వైపింగ్ మిషన్లు వాడకపోవడంతో వాటిని వెనక్కి పంపించాం రామాంజనేయులు ఈవో కొమురవెల్లి అన్నారు.

# సిద్దిపేట జిల్లాలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ.

15 వేల కోళ్లు చచ్చి పోయినవి.!

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




సిద్దిపేట జిల్లాలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయింది జిల్లాలోని తొగుట, మండలం కన్గల్ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు. గ్రామంలోని ఓ కోళ్లఫామ్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు తేల్చారు.
బర్డ్ ఫ్లూతో కోళ్ల ఫామ్లో 15 వేల కోళ్లు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మొన్నటిదాకా ఆంధ్రాని గడగడలాడించిన బర్డ్ ఫ్లూ వైరస్ తాజాగా తెలంగాణపై పంజా విసిరింది.
రెండు నెలలుగా యాదాద్రి భువనగిరి, నల్గొండ, తదితర జిల్లాల్లో పెద్ద ఎత్తున కోళ్లు బర్డ్ ఫ్లూతో చనిపోగా, ఇటీవల రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బాట సింగారంలోని ఓ పౌల్ట్రీ ఫామ్?లో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. అధికారులు కోళ్ల శాంపిల్స్ సేకరించి ల్యాబ్లో పరీక్షలు చేయించగా బర్డ్ ఫ్లూ అని తేలింది.రంగారెడ్డి జిల్లా బాట సింగారంలోని పౌల్ట్రీ ఫామ్లో బర్డ్ ఫ్లూ సోకడంతో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. ఆ కోళ్లను పరిశీలించిన అధికారులు శాంపిల్స్ని భోపాల్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ఎన్ఐహెచ్ఎస్ఏడీ,కు పంపించారు.
ఆ కోళ్లకు హెచ్5ఎన్1 వైరస్ సోకిందని సైంటిస్టులు ధ్రువీకరించారు. దీంతో సదరు పౌల్ట్రీ ఫామ్?లోని దాదాపు 10 వేల కోళ్లను చంపేసి జేసీబీ సాయంతో పూడ్చిపెట్టారు. ఆ ఫామ్?ను సీజ్ చేయడంతో పాటు అబ్దుల్లాపూర్మెట్ ప్రాంతంలో కోళ్లు, గుడ్లు అమ్మకుండా నిషేధం విధించారు.
బర్డ్ ఫ్లూ ప్రధానంగా కోళ్లు, పక్షుల మధ్య వ్యాపిస్తుంది. వ్యాధి సంక్రమించిన కోళ్లు, పక్షుల మలం, లాలాజలం, మ్యూకస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో పౌల్ట్రీ పరిశ్రమలో పని చేసే వారికి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కోడి, బాతు, పావురాల వంటి పక్షులకు దగ్గరగా ఉండే వ్యక్తులకు అధిక ముప్పు ఉంటుంది.అయితే, వేడితో కూడిన పొడి వాతావరణంలో వైరస్ ఎక్కువ సేపు బతకలేదని, చల్లని, తడి వాతావరణం లోనే దీర్ఘకాలం సజీవంగా ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. ఇక బర్డ్ ఫ్లూ సోకిన వ్యక్తుల్లో కనిపించే ముఖ్యమైన లక్షణాలు
తీవ్రమైన జ్వరం, గొంతు నొప్పి, శ్వాసకోశ సమస్యలు, కళ్లలో ఇన్ఫెక్షన్, వాంతులు, విరేచనాలు ఉంటాయి. సాధారణ ఫ్లూ లక్షణాలతో పోలిస్తే తీవ్రమైన ప్రభావం ఉంటుంది.
బర్డ్ ఫ్లూ బారిన పడి చనిపోయిన కోళ్లను తాకడం, పచ్చి కోడిమాంసం తినడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. చికెన్?ను కనీసం 70 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో వండుకుంటేనే బర్డ్ ఫ్లూ వైరస్ చనిపోతుందని చెప్పారు. వీలైనంత వరకు బయటి ఆహార పదార్థాలు తినకుండా ఉండడం మేలని సలహా ఇస్తున్నారు.

# తెలంగాణ కు వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



స్వాగత ఏర్పాట్ల పరిశీలనలో పర్యాటకశాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్
తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్? వరల్డ్? పోటీలు ఉండాలని తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ అధికారులకు దిశనిర్దేశం చేశారు. పోటీల్లో పాల్గొనే రూప దర్శినులకు నగరం లో స్వాగతం ఏర్పాట్లు పై చార్మినార్ సమీప చౌమోహల్లా ప్యాలెస్ లో సమీక్ష నిర్వహించారు.
వచ్చే నెల మే 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరగనున్నాయి, ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన మోడల్స్? పాల్గొంటారు. వారు మే 6, 7న హైదరా బాద్ కు? చేరుకుంటారు.
దీంతో వారి రాక సందర్భం గా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. వీటి ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్ల తో ప్యాలెస్ లో క్షేత్రస్థా యిలో పర్యటించారు.వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్
అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారుల కు సూచించారు. 120 మంది మోడల్స్? తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్?
ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందిం చేలా ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటో షూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొం దించాలని సూచించారు.

# దుబ్బాక లోని హబ్సిపూర్ మహాత్మ జ్యోతి బా పూలే

## తెలంగాణ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను

## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సందర్శించారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని డార్మెంటరీ గదులు మరుగుదొడ్లు రిపేర్లు, కిటికీలు తలుపులు రిపేర్లు మరియు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.
వంట గదిలో వండిన అన్నం కూరలను పరిశీలించి రుచి చూసి కూరల్లో ఉప్పు సరి సమానంగా వేయాలని, తాజా కూరగాయలు వాడాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని, కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి తెలిపారు. స్టోర్ గదిని పరిశీలించి పసుపు, కారం, నూనె ఇతరత్రా వస్తువులు నాణ్యత పరమైన మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఎల్లప్పుడూ స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు.
మరుగుదొడ్లను పరిశీలించి ఎల్లప్పుడూ రన్నింగ్ వాటర్ వచ్చే విధంగా మరియు బ్లీచింగ్ చేయాలని తెలిపారు. 8వ తరగదిలలోకి వెళ్లి పిల్లలతో అప్యాయంగా పలకరించారు. అన్ని సదుపాయాలు బాగున్నాయా అని విద్యార్థులను అడగ్గా బాగానే ఉన్నాయని తెలిపారూ. స్టడీ అవర్స్ లో గణిత సమస్యలను ఎక్కువగా ప్రాక్టీస్ చెయ్యాలని సూచించారు. మీకు కావాల్సిన ప్రస్తుతం డర్మటరి 2 గదులు, మరుగుదొడ్ల డోర్స్, తరగతి గదులకు కిటికీలు తలుపులు, మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఐ డి సి ఏఈ వచ్చి మీకు కావాల్సిన అన్ని పనుల్లో వారికి తెలిపి ఎస్టిమేట్ సిద్ధం చేస్తాడని ప్రాధాన్యత ప్రకారం అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పనులు పూర్తి అయ్యాకా మళ్లీ వస్తానని తరగతిలో చదువులో వెనకబడిన విద్యార్థుల దృష్టి సారించాలన్నారు. పాఠశాల మంచి స్వేచ్ఛ వాతవరణం బాగుందని పట్టుదలతో చదివి జీవితం బంగారు బాటలు వేసుకోవాలి విద్యార్థులకు తెలిపారు.
కలెక్టర్ వెంట ఎంఈఓ ప్రభుదాస్, తహసీల్దార్ సంజీవ్, ఎంపీడీవో భాస్కర శర్మ, గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీజేపీ రేవంత్ మధ్య రహస్య బంధం ఇదే

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని తెలిపారు. బంజారాహిల్స్లోని తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో చిట్చాట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని చెప్పారు. రాజకీయ బాంబులు పేలక పోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు.

**రేవంత్పై చర్యలేవీ:**

రేవంత్, రాహుల్ ఆర్ఆర్, టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్కు అంత ఉలికిపాటు ఎందుకని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.

**కేంద్రం భూముల అమ్మకం ఆపలేదా,**

రేవంర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే కాంగ్రెస్కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

**ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఎలా,**

నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్ను తెలంగాణ అడ్వైజర్ గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున ఆదిత్యానాథ్ దాస్ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు.

# కామారెడ్డిలో మరోసారి బట్ట బయలైన కల్తీకల్లు బాగోతం

ప్రాణాలు పోతున్న పట్టించుకోరా.?

కామారెడ్డి, ప్రతినిధి ఉదయం న్యూస్



కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. గాంధారి మండలం గౌరారంలో కల్తీకల్లు తాగి 30 మంది అస్వస్థకు గుర య్యారు. అందులో ఆరుగు రి పరిస్థితి సీరియస్గా ఉంది. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ ఐసీయూ లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. గౌరారం లోని కల్లు దుకా ణంలో కల్లు తాగిన వారు వింతగా ప్రవర్తిస్తున్నారు. కుస్తీ పోటీల సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన గ్రామస్తులు కల్లు తాగారు. కల్లు దుకాణం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.మంగళవారం కూడా కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామం లోని ఓ కల్లు దుకాణంలో కల్తీకల్లు తాగిన 22 మంది
వింతగా ప్రవర్తించారు. అందరూ పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుండటంతో కుటుంబ సభ్యులు బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్, సంగెం, హాజీపూర్, దుర్కి గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో, నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కల్తీ కల్లు కేసు ఘటన వెలుగు చూడటంతో ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

# గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషం...

బద్వేలు ఉదయం ప్రతినిధి



**ఒక్కో సిలెండర్ పై రూ 50 పెంపు..**

**పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సతమతమవుతున్న ప్రజలకు గోరుచుట్టుపై రోకటిపోటులా గ్యాస్ ధర పెంపు..**

**పేద,సామాన్య జనం నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు...**

**దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు ఏపీలోనే..**

**పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి...**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్**

గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సామాన్యుడి వంటింట్లో గ్యాస్ ధరలు మంటలుపుట్టిస్తున్నాయన్నారు. గత కొన్ని రోజులుగా వాణిజ్య సిలెండర్ ధరలను పెంచుతూ వస్తున్న ప్రభుత్వం తాజాగా గృహ వినియోగ దారులకు వాత పెట్టిందన్నారు. వంట గ్యాస్ ధరను కేంద్రం రూ 50 పెంచి పేద,సామాన్య జనం నడ్డి విడిచిందన్నారు.
ఉజ్వల్ యోజన పథకం క్రింద అందచేసే సిలెండర్ పై కూడా రూ 50 భారాన్ని మోపారాన్నారు.సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ ధరలు భారం అవుతున్నాయన్నారు.14.2 కేజీల ఎల్ పి జి గ్యాస్ సిలెండర్ ధర రూ 853 నుంచి రూ 903కు చేరిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్యుడిపై మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు సిలెండర్ రేటు పెంచడం భారంగా మారిందన్నారు.కూరగాయల ధరల నుంచి కిరాణా సరుకుల వరకు ధరలు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్లో భాగంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు చాలామందికి అందడం లేదన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు ప్రకటించారని, ముందుగా వినియోగదారులు సిలిండర్ ధర ఏజెన్సీలకు చెల్లించాలని, రెండు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం సబ్సిడీ కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారన్నారు.ఈ మేరకు తొలివిడత కింద ఇప్పటివరకూ ముప్పై, నలభై శాతం మందికి సిలిండర్ రాయితీ డబ్బులు వారి ఖాతాకు జమ కాలేదన్నారు.తొలి సిలిండర్ సరఫరాకు మార్చి 31 న గడువు ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి రెండవ సిలెండర్ పంపిణీ పక్రియ మొదలైందన్నారు. మొదటి సిలిండర్ సబ్సిడీ తమకు వర్తిస్తుందో లేదోనని మిగిలిన గ్యాస్ వినియోగ దారులు ఆందోళనచెందుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

**దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు మన రాష్ట్రంలోనే...**

దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు మన రాష్ట్రంలోనే అధికంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో లీటర్ పెట్రోల్ ధర రూ 109.22, కర్ణాటక లో లీటర్ పెట్రోల్ ధర 102.92, తమిళనాడు లో లీటర్ పెట్రోల్ ధర రూ 101.84 ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలలో మనకంటే తక్కువ రేట్లు వున్నాయన్నారు. అన్ని రాష్ట్రాల కన్నా డీజిల్,పెట్రోల్ ధరలు రూ 10 తగ్గి ఉండేలా చేస్తామని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో చెప్పారని, ఆ మేరకు కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

ఉదయం న్యూస్



## జాతీయ పార్టీలకు విరాళాలు.. భాజపా టాప్



దిల్లీ: 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ పార్టీలు పొందిన విరాళాల వివరాలను ఏడీఆర్ (అసోసియేటెడ్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) వెల్లడించింది. దీని ప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపాకు అత్యధిక విరాళాలు అందాయి. ఆ పార్టీకి రూ.2243 కోట్లు సమకూరాయి.

ఇక అన్ని పార్టీలకు వచ్చిన విరాళాల మొత్తం రూ.2,544.28 కోట్లుగా ఉంది. గత ఏడాది ఈ సంఖ్య రూ.12,547 కోట్లు. ఈ ఏడాది వచ్చిన మొత్తం విరాళాల్లో ఒక్క కాషాయ పార్టీయే 88 శాతం దక్కించుకుంది. విరాళాల్లో 211 శాతం పెరుగుదల కనిపించింది. ఇక ఆ తర్వాత రూ.281 కోట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. ఆమ్‌ఆద్మీ పార్టీ, సీపీఎం, నేషనల్స్ పీపుల్స్ లాంటి పార్టీలకు తక్కువ మొత్తంలో విరాళాలు వచ్చాయి. ఇక బీఎస్పీ మరోసారి తమకు ఎలాంటి విరాళాలు రాలేదని ప్రకటించింది.

## మార్కెట్ నష్టాలు.. స్వయంగా చేసుకున్న గాయాలు: కాంగ్రెస్



దిల్లీ: స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. మార్కెట్లు నష్టపోవడం చూసి తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీల చర్యల కారణంగానే మార్కెట్లు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నాయని ఆరోపించారు. టారిఫ్‌లకు తగ్గట్లుగానే మార్కెట్లు స్పందిస్తున్నాయన్నారు. "ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను తాము మంచి స్నేహితులుగా అభివర్ణించడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఇద్దరూ తమ ఆర్థికవ్యవస్థలు పతనం అవ్వడానికి స్వయంగా సమస్యలు సృష్టించుకోవడంలో నిపుణులు. 2016 నవంబర్ 8న చేసిన నోట్ల రద్దు, 2025 ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చిన పరస్పర సుంకాలు వీటికి ఉదాహరణలు" అని ఆయన అన్నారు.

## నేను బతికున్నంత కాలం.. మీ ఉద్యోగాలకేమీ కాదు: మమతా బెనర్జీ



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు విని శోకంతో తన గుండె బండరాయిగా మారిందని అన్నారు. తాను ప్రాణాలతో ఉన్నంతవరకు అర్హులెవరు తమ ఉద్యోగాలు కోల్పోలేరని హామీ ఇచ్చారు. "ఇటీవల అత్యున్నత న్యాయస్థానం టీచర్ల నియామకం అంశంలో ఇచ్చిన తీర్పు విని నా హృదయం శోక సంద్రమైంది. బండరాయిగా మారింది. ఆ తీర్పు ఆమోదయోగ్యంగా లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు నన్ను జైల్లో పెట్టే అవకాశం లేకపోలేదు. ఎవరైనా నాకు సవాల్ విసిరితే.. వారికి సమాధానం చెప్పగలను. అర్హులు ఉద్యోగాలు కోల్పోడాన్ని భరించలేను. నేను ప్రాణాలతో ఉన్నంతవరకు వారి ఉద్యోగాలను కాపాడతాను" అని టీచర్లతో సమావేశమైన సందర్భంగా దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## పారిపోవద్దు.. ఉద్యోగాలివ్వండి: రాహుల్ గాంధీ



బిహార్‌లోని బెగుసరాయ్‌లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్‌ఎస్‌యూఐ(నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) నేషనల్ ఇన్‌ఛార్జి కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈసందర్భంగా యువతకు ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు. బిహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని.. యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బిహార్ యువత సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. బిహార్‌లో నిర్వహిస్తున్న 'వైట్ టీ-షర్ట్' ఉద్యమంలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని.. అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, పేపర్ లీక్‌లు మొదలైన సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

## ఈసారి వెరీ ఇంట్రెస్టింగ్‌గా సీడబ్ల్యూసీ సమావేశాలు

గుజరాత్: అహ్మదాబాద్ వేదికగా రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు కాంగ్రెస్ విస్తృత స్థాయి సీడబ్ల్యూసీ సమావేశాలు జరుగనున్నాయి. పార్టీ బలోపేతం, పార్టీ పునరుద్ధరణ చేసే లక్ష్యంగా సమావేశంలో చర్చించనున్నారు. రేపు(మంగళవారం) ఉదయం 11 గంటలకు విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభకానుంది. ఎల్లుండి(బుధవారం) ఉదయం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సమావేశం జరుగనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 64 ఏళ్ల తర్వాత "ఏఐసీసీ" కీలక సమావేశాలు జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో, సుమారు 1200 మంది ఏఐసీసీ సభ్యులతో పాటు, మొత్తం 1500 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలు నిర్వహించాలని గత ఏడాది (2024) డిసెంబర్ 26వ తేదీన కర్నాటకలోని బెలగావిలో జరిగిన విస్తృత "కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ" (సీడబ్ల్యూసీ) సమవేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# సరిహద్దు భద్రతకు.. ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థ: అమిత్ షా



శ్రీనగర్: దేశ సరిహద్దుల్లో చొరబాట్లను నివారించేందుకు కేంద్రం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను మోహరిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఉగ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు, భూగర్భ సొరంగాలను గుర్తించి ధ్వంసం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్ హీరానగర్ సెక్టార్‌లోని బీఎస్ఎఫ్ బోర్డర్ ఔట్‌పోస్ట్ 'వినయ్'ను సందర్శించిన కేంద్రమంత్రి.. సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.

"సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు రెండు నమూనాల ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేశాం. వాటి ఏర్పాటు అనంతరం సమాచార సేకరణ, శత్రువుల ఆగడాలకు వేగంగా అడ్డుకట్ట వేయడం సులభతరం అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చొరబాట్లు, సొరంగాలను గుర్తించేందుకు అనేక పరీక్షలు నిర్వహించాం. కొన్ని సంవత్సరాల్లో భారత్- పాకిస్థాన్, భారత్- బంగ్లాదేశ్ సరిహద్దులు పూర్తిస్థాయిలో సాంకేతికత నిఘాలో ఉంటాయి" అని అమిత్ షా తెలిపారు. భద్రతకు సంబంధించి 26కు పైగా ప్రాజెక్టులు ప్రస్తుతం పరీక్ష దశలో ఉన్నాయని, వాటిలో యాంటీ-డ్రోన్ టెక్నాలజీ కూడా ఉందని చెప్పారు. వచ్చే మార్చి కల్లా సానుకూల ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

పర్యటనలో భాగంగా కఠువా జిల్లాలో 2019లో అమరుడైన బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ ప్రసాద్‌కు అమిత్ షా నివాళులర్పించారు. బీఎస్ఎఫ్ సిబ్బంది త్యాగాలు, శౌర్య పరాక్రమాలను ప్రశంసించారు. "దేశ భద్రత విషయానికి వస్తే బీఎస్ఎఫ్‌కు ఘన చరిత్ర ఉంది. విపత్కర వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సవాళ్లను ఎదుర్కొంటూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తారు. భద్రతా బలగాలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్థానికంగా రూ.47 కోట్లతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

## NSUI 55వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందిలి



**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం.ఈ రోజు %NSUI% 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని %NSUI% వనపర్తి జిల్లా నాయకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో %NSUI% జెండా ఎగురవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది.

%NSUI%జిల్లా నాయకులు శ్రీకాంత్ సంగాకర మాట్లాడుతూప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ, నాణ్యమైన విలువల ఆధారంగా బాధ్యతాయుతమైన పౌరులు, నాయకులను రూపొందించేందుకు విద్యార్థి సమాజానికి సాధికారత కల్పించాలనే లక్ష్యంతో , కేరళ విద్యార్థి సంఘం మరియు పశ్చిమ బెంగాల్ ఛత్ర పరిషత్‌లను విలీనం చేస్తూ 1971లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ %NSUI% ని ఏర్పాటు చేశారని,నేడు %NSUI% దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఉంది అని జిల్లా నాయకులు శ్రీకాంత్ అన్నారు.NSUI% ప్రతి ఒక్క విద్యార్థికి విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం సమస్యలపై పోరాడే తత్వం నాయకత్వ.లక్షణాలను పెంపొందించి వారిని గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందని .ఎన్.ఎస్.యు.ఐ లో సంఘంలో పని చేసి ఎందరో కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో గొప్ప గొప్ప,పదవులు అధిరోహించారని వారు అన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం నుంచి మాజీ %NSUI% రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్ విద్యార్థి. నిరుద్యోగులు పక్షాన గలమెత్తి బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేసినందుకుగాను అధిష్టానం ఆయన కష్టాన్ని గుర్తించి %MLC% గా. అవకాశం కల్పించిందని, అలాగే బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి గతంలో ఎన్.ఎస్.యు.ఐ విభాగంలో చురుకుగా పని చేసే గుర్తించి ఈరోజు టీపీసీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించింది

## రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్:



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులపై చర్చించి వాటికి అనుమతులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది కేంద్రం. ఇందులో భాగంగా ఎప్పుడు నుంచో పెండింగ్‌లో ఉన్న రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్ కోసం కేంద్రం రూ.1,332 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి ప్రముఖ యాత్రా క్షేత్రాలకు వచ్చే లక్షలాది భక్తులకు ప్రయోజనం కలగనుందని.. అలాగే తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య రంగాలలో హబ్ లుగా ఉండడం వల్ల స్థానికులకు, విద్యార్థులకు, రోగులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయి.ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా 17 మెజర్ వంతెనలు, 327 మైనర్ వంతెనలు, 7 పై వంతెనలు, 30 అండర్‌పాస్ వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ డబ్లింగ్ పనులు పూర్తి అయితే, రోడ్డుమార్గం మీద రద్దీ తగ్గి, రైలు మార్గం ఎక్కువ ఉపయోగిస్తారని తెలిపారు. దీని వల్ల 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారం తగ్గుతుందని, అలాగే 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని మంత్రి అశ్వి నీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తవడంతో, కేంద్ర కేబినెట్ నుంచి అధికారిక ఆమోదం లభించటం ఈ ప్రాజెక్టును వేగంగా అమలు చేసే దిశగా సాగనుంది.

# గాజా.. ఇక ఎవరూ ఉండలేరక్కడ!

గాజాలోకి చొచ్చుకుపోతోన్న ఇజ్రాయెల్ సైన్యం 50 శాతం భూభాగాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు గత నెల నుంచి హమాస్‌పై యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడంతో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతోంది. ఇళ్లు, పొలాలు, ఇతర మౌలిక సదుపాయాలను మళ్లీ వాడుకోలేని విధంగా ధ్వంసం చేస్తున్నాయని హక్కుల సంఘాలు వెల్లడించాయి. దాంతో మిలిటరీ బఫర్ జోన్ ఇటీవల వారాల్లో రెట్టింపయింది. బందీలను విడిపించేందుకే ఈ స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఇజ్రాయెల్ చెప్తోంది. హమాస్ ఓడిపోయిన తర్వాత గాజాలో భద్రతాపరమైన నియంత్రణను కలిగి ఉంటామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఈ కూల్చివేతల్లో భాగమైన ఒక సైనికుడు మాట్లాడుతూ.. "వారు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగల్లేదు. ఇక వారు ఎప్పటికీ తిరిగి రారు" అని పాలస్తీనా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. ఆ నేల బంజరు భూమిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. తమ దేశాన్ని రక్షించుకోవడానికి, మరీ ముఖ్యంగా 2023లో హమాస్ దాడితో భయాందోళనల్లో చిక్కుకుపోయిన దక్షిణ ప్రాంతంలో భద్రతను మెరుగుపర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పింది.

## వక్ఫ్ చట్ట చెల్లుబాటుపై పిటిషన్ల విచారణకు సుప్రీం సమ్మతి

దిల్లీ: వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ డీఎంకే సహా పలు పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. జమీయత్ ఉలేమా-ఏ-హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ చేసిన వాదనలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. త్వరలోనే విచారణ తేదీని ప్రకటిస్తామంది.



## ఆ నిర్ణయం వెనక్కి తీసుకోండి!

### చైనాకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో.. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34% అదనపు సుంకం విధించాలని చైనా ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై భగ్గుమన్న అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఏప్రిల్ 8లోగా డ్రాగన్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచించారు. లేదంటే ఏప్రిల్ 9 నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశంతో చర్చలు కూడా నిలిపివేస్తామని తేల్చి చెప్పారు.

"అమెరికాపై చైనా 34 శాతం అదనపు సుంకాలను ప్రకటించింది. ఆ దేశం ఇప్పటికే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తోంది. కంపెనీలకు అక్రమ రాయితీలు, దీర్ఘకాలికంగా కరెన్సీ అవకతవకలకు పాల్పడుతోంది. నేను హెచ్చరించినప్పటికీ.. అదనపు సుంకాల ద్వారా అమెరికాపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఏ దేశమైనా యత్నిస్తే వెంటనే మరిన్ని టారిఫ్‌లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. తొలుత ప్రకటించిన దానికంటే పెద్దఎత్తున విధిస్తాం. అందువల్ల.. ఏప్రిల్ 8 నాటికి చైనా తన 34 శాతం అదనపు సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేకపోతే.. ఏప్రిల్ 9 నుంచే ఆ దేశంపై 50% అదనపు టారిఫ్‌లు విధిస్తాం. ఆ దేశంతో అన్ని చర్చలూ రద్దు చేస్తాం" అని సామాజిక మాధ్యమాల వేదికగా ట్రంప్ హెచ్చరించారు. అంతకుముందు ట్రంప్ చైనాపై 34% ప్రతీకార సుంకాలను ప్రకటించారు. దీనికి డ్రాగన్ సైతం దీటుగా స్పందించింది. రెండువిధాలా

వాడుకునేందుకు అవకాశం

ఉన్న వస్తువులను అమెరికాకు చెందిన 16 సంస్థలకు ఎగుమతి చేయడంపై నిషేధం విధించాలని నిర్ణయించింది. అమెరికాలోని రక్షణ, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ల పరిశ్రమలను దెబ్బతీసే రీతిలో కొన్ని రకాల అరుదైన ఖనిజాల ఎగుమతులపై నియంత్రణలు ప్రకటించింది. దీంతోపాటు ప్రతీకార సుంకాలపై 'ప్రపంచ వాణిజ్య సంస్థ' (డబ్ల్యూటీవో)లో వ్యాజ్యం దాఖలు చేసింది. ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానంటూ స్పష్టం చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కడప జిల్లాలో 11వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లాలో ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం నుంచి జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తారు3.30 గంటలకు విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి కడప ఎయిర్పోర్ట్ కు బయలుదేరునున్న సీఎం నాలుగున్నరకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని ఒంటిమిట్ట టిటిడి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు.. సాయంత్రం 5 గంటలకు ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకుని ఉన్న నారా చంద్రబాబునాయుడు దంపతులు..సాయంత్రం 6 గంటల నుంచి 6:30 మధ్య కోదండ రామస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం.. 6:45 నుంచి 8:30 వరకు సీతారామ కళ్యాణోత్సవం లో పాల్గొన్న సీఎం ..స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాలు తలంబ్రాలు సమర్పించనున్న సీఎం... 8:40కి తిరిగి టీటీడీ గెస్ట్ హౌస్ కు చేరుకున్న సీఎం... అక్కడే రాత్రి బస చేయనున్న సీఎం... తిరిగి 12వ తేదీ ఉదయం 9 గంటలకు కడప ఎయిర్పోర్ట్ నుండి విజయవాడ చేరుకోనున్న సీఎం...10:30 కు విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి ఉండవల్లి నివాసానికి ముఖ్యమంత్రి వెళతారు.

# వైసీపీ నాయకులపై భగ్గుమన్న టిడిపి నాయకులు...

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 9, (ఉదయం న్యూస్):**




కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల మండల టిడిపి కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆరోపణలు చేయడం తగదని టిడిపి నాయకులు అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి కార్యకర్తలను పట్టించుకోకుండా కొలిమిగుండ్ల మండలంలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారితో కుమ్మక్కై లబ్ధి పొంది అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ కార్యకర్తలపై ఎక్కడలేని ప్రేమ కాటసాని రామిరెడ్డి కి పుట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా వైసీపీ వారే ఫ్యాక్టరీలలో కాంట్రాక్టు పనులు చేసుకుంటున్నారని మా బీసీ జనార్దన్ రెడ్డి మంచితనం వల్లనే ఇంకా వైసీపీ నాయకులు పరిశ్రమలలో లబ్ధి పొందుతున్నారని, గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల వెంకటరెడ్డి కుటుంబం, మరియు మండలంలో మండల నాయకులు ఒకరు ఇద్దరు తప్ప గ్రామస్థాయిలో నాయకులు గాని కార్యకర్తలు గాని ఎవరు లబ్ధి పొందలేదని మా నాయకుడు బిసి జనార్దన్ రెడ్డి ద్వారా ప్రతి గ్రామ స్థాయి నాయకుడు లబ్ది పొందుతున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలలో కూడా ఎక్కడ నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చిన దాఖలాలు లేవని కొలిమిగుండ్ల మండల టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పై బగ్గుమన్నారు.

ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, కొండారెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యం

**ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం**

**ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో భారతరత్న,తొలి మహిళ ప్రధానమంత్రి,పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్యుఐ) 55వ ఆవిర్భావ దినోత్సవంను బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థుల తో కలిసి ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ 1971 సంవత్సరం ఏప్రిల్ 9న ఢిల్లీలో ఎన్ఎస్యుఐ విద్యార్థి విభాగాన్ని శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రారంభించారని,విద్యార్థుల సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై , విద్యార్థులు యువత స్పందించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ,అందుకే ఎన్ఎస్యుఐ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యమన్నారు . చదువు, స్వేచ్ఛ, ఉపాధి, భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందించడము కోసం ఎన్ఎస్ యుఐ నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కారంలో విఫలం చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ ,సతీష్, రాజశేఖర్, కార్తీక్, హనుమంతు, ప్రవీణ్ కుమార్,ధర్మేంద్ర, మల్లి, ఉమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా మండల ఎరిగట్ల గ్రామం తాళ్ల రాంపూర్ వీడీసీ ని రద్దు చేయాలి

**ఉదయ్ న్యూస్ వనపర్తి .**



తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ డిమాండ్...తాళ్ల రాంపూర్ ఏర్గట్ల మండలం ,బా నియోజకవర్గంనిజాంబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం .నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం లోని ఏర్గట్ల మండల కేంద్రం తాళ్ల రాంపూర్ గ్రామంలో దాదాపు 16 మంది గీత కార్మికులను బహిష్కరించడం అమానుషమని రోజురోజుకు వీడీసీల నియంతృత్వ పరిపాలన అరికట్టే విధంగా చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు అప్క గజేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. గీతా కార్మికులలో ఎస్సీ ఎస్టీ బీసీలు అందరూ కలిసి జీవనాభివృద్ధి కోసం పనిచేస్తుండగా వారిని భంగం కలిగిస్తూ అవమానపరచడమే కాకుండా గ్రామం నుండి బహిష్కరణ చేసినందున వీడీసీలపై తగిన చర్య తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్టు అప్క గజేందర్ యాదవ్ తెలియజేశారు.అదేవిధంగా శ్రీరామనవమి పర్వదినాన గౌడ సోదరులు కుంకుమార్చన లో భాగంగా ఆలయంలో కూర్చొని కుంకుమార్చన చేయ టానికి అన్ని సిద్ధం చేసుకుని వచ్చారని వారిని అదే సమయంలో నుంచి బయటకు గెంటి వేయడం పట్ల అప్క గజేందర్ యాదవ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భారతదేశంలో స్త్రీకి ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలని మన సాంప్రదాయంలో ఉన్నదని దాన్ని పక్కనపెట్టి ఈరోజు వీడీసీ దుశ్చర్యకు సిగ్గుపడాలని అప్క గజేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో ఒక వార్డ్ మెంబర్ కు కానీ గ్రామ సర్పంచ్ గాని ఓటు హక్కుతో ఆయనకు ఒక స్థానాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని తెలియజేశారు. దీనిని వీడిసి సభ్యులు తప్పుతో పట్టించే విధంగా కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా గ్రామస్తులను రెచ్చగొడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదు అని తీవ్రంగా ఆయన హెచ్చరించారు. ఎవరైతే విడిసి సభ్యులు ఉన్నారో వారి తక్షణమే రద్దుచేసి వారినీ కస్టడీలోకి తీసుకోవాలని ఆర్మూర్ ఏసీపి కి కోరారు గీత కార్మికులకు, గౌడ కులస్తులకు తగిన బందో బస్తు ఏర్పాటు చేయాలని, వారికి ప్రాణహాని ఉందని, గ్రామంలో 144 సెక్షన్ విధించాలని, పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్మూర్ ఏసీపి ని అప్క గజేందర్ యాదవ్ కోరారు.వెంటనే తాళ్ల రాంపూర్ లో వీడీసీ వ్యవస్థను రద్దు చేయాలని ఆయనడిమాండ్ చేశారు. గీత కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్రికా ప్రకటన విడుదల చేశారు

# చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు పట్టణం లోని సి.ఆర్. నగర్ లో స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు దిగ్గజం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది.
ఈ సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ ధనికుడు జమీందారు కుటుంబానికి చెందిన ఈయన తన యొక్క వ్యక్తిగత జీవితాన్ని ఫణంగా పెట్టి పేద. బడుగు. బలహీన. వర్గాల ప్రయోజనాల కోసం తన యొక్క సొంత ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టి నికార్సైన కమ్యూనిస్టు జీవితం గడపారని ఆయన కొనియాడారు.
పెత్తందారి విధానం కు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అందరినీ ఏకం చేసి ఇల్లు.భూమి. లేని పేదలను ఐక్యపరిచి భూ పోరాటాలు నిర్వహించి ఆద్యుడు అయ్యారని తెలిపారు తెలిపారు తెలిపారు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. నల్లిపోగు నాగేశం. రామసుబ్బారెడ్డి. చేజర్ల రవి. నరసయ్య. భాష. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు,

# ఆవులను వధిస్తున్నారు నిరోధించండి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ వడ్డేపల్లి హనుమంతు**

**కోదాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కోదాడ పట్టణ పరిధిలో నిర్భయంగా పగటి పూటనే నడి రోడ్ మీదనే ఆవులను వధిస్తున్నారని, అధికారులు కఠిన చర్యలు తీసుకొని నిరోధించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు. మున్సిపల్, పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. కోదాడ పట్టణంలో ఆవుని కోసిన ఒక సంఘటనలో
చట్ట విరుద్ధ పనులను నిరోధించాల్సిన స్థానిక అధికారులు, మరోప్రక్కన స్పందించకుంటే సమాజంలో ఘర్షణలు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, రాష్ట్రంలో ముఖ్యంగా కోదాడలో ఆవుల వధను తక్షణమే నిరోధించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు విజ్ఞప్తి చేసారు.

# రమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో ఇటీవల కాలంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తుగ్గలి రమణారెడ్డి సతీమణి సరస్వతి చిత్రపటానికి పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి బుధవారం రోజున నివాళులర్పించారు. అనంతరం రమణారెడ్డి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి,ప్రసాద్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ బాబు



**తుగ్గలి: ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల గుడిసెగుప్పరాళ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సోమశేఖర్ గౌడ్ కుమారుడు రామ్మోహన్ గౌడ్,మౌనిక వివాహ వేడుకలు బుధవారం గుడిసెగుప్పరాళ్ల గ్రామంలో సోమశేఖర్ గౌడ్ స్వగృహంలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్,కర్నూల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,తుగ్గలి టిడిపి మండల టీడీపీ కన్వీనర్ తిరుపాల్ నాయుడు, సిపిఐ నాయకులు నబి రసూల్,సుల్తాన్, టిడిపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, చక్రపాణి,గంగసాని మోహన్,మారెళ్ల వెంకటరాముడు,సుధాకర్ గౌడ్, హనుమంతు గౌడు,పెద్దయ్య, పలువురు సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రభుత్వ అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై వధూవరుల ఆశీర్వదించారు.

# కడప జిల్లాలో ఈనెల 11వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లాలో ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం నుంచి జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తారు3.30 గంటలకు విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి కడప ఎయిర్పోర్ట్ కు బయలుదేరునున్న సీఎం నాలుగున్నరకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని ఒంటిమిట్ట టిటిడి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు.. సాయంత్రం 5 గంటలకు ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకుని ఉన్న నారా చంద్రబాబునాయుడు దంపతులు..సాయంత్రం 6 గంటల నుంచి 6:30 మధ్య కోదండ రామస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం.. 6:45 నుంచి 8:30 వరకు సీతారామ కళ్యాణోత్సవం లో పాల్గొన్న సీఎం ..స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాలు తలంబ్రాలు సమర్పించనున్న సీఎం... 8:40కి తిరిగి టీటీడీ గెస్ట్ హౌస్ కు చేరుకున్న సీఎం... అక్కడే రాత్రి బస చేయనున్న సీఎం... తిరిగి 12వ తేదీ ఉదయం 9 గంటలకు కడప ఎయిర్పోర్ట్ నుండి విజయవాడ చేరుకోనున్న సీఎం...10:30 కు విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి ఉండవల్లి నివాసానికి ముఖ్యమంత్రి వెళ్తారు.

# చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పట్టణం లోని సి.ఆర్. నగర్ లో స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు దిగ్గజం చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది.
ఈ సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ ధనికుడు జమీందారు కుటుంబానికి చెందిన ఈయన తన యొక్క వ్యక్తిగత జీవితాన్ని ఫణంగా పెట్టి పేద. బడుగు. బలహీన. వర్గాల ప్రయోజనాల కోసం తన యొక్క సొంత ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టి నికార్సైన కమ్యూనిస్టు జీవితం గడపారని ఆయన కొనియాడారు.
పెత్తందారి విధానం కు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అందరినీ ఏకం చేసి ఇల్లు.భూమి. లేని పేదలను ఐక్యపరిచి భూ పోరాటాలు నిర్వహించి ఆద్యుడు అయ్యారని తెలిపారు తెలిపారు తెలిపారు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దలపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. నల్లిపోగు నాగేశం. రామసుబ్బారెడ్డి. చేజర్ల రవి. నరసయ్య. భాష. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు,

# ఇంటి పండుగలా రజతోత్సవ సభకు రావాలి.రజతోత్సవ సన్నాహక సమావేశంలో గట్టు,వాకిటి.



**ఉదయం న్యూస్ వనపర్తి**

కె.సి.ఆర్ అధ్యక్షతన ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశం ఈరోజు మెట్టుపల్లి(6వ వార్డ్)నందు జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ 14 ఏండ్ల ఉద్యమ చరిత్ర అనంతరం 10ఏండ్ల అధికారంలో తెలంగాణ సుభిక్షంగా ఉండి హరిజన,గిరిజన,బడుగు వర్గాలు,రైతు కార్మిక కర్షక విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు అని అన్నారు. అనేక దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని కరెంట్ ,రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా వంటి పథకాలకు తిలోదకాలు ఇచ్చింది అని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు,420 హామీలు మహిళలకు 2500,తులం బంగారం,నిరుద్యోగ భృతి,విద్యార్థులకు విద్యా భరోసా, స్కూటీలు వంటి పథకాలు తుంగలో తొక్కి ప్రజలను హరిగోసా పెడుతుందనిఅందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేసేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ అస్థిత్వం కోసం పుట్టిన పార్టీ బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పండగలా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఈ సభ విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండెం.కురుమూర్తి యాదవ్ ,నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి,ఉంగ్లం . తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,జోహెబ్ హుస్సేన్,డాక్టర్. ధ్యానియల్,నార్యవంశం.గిరి,స్టార్.రహీమ్,ఆరీఫ్,సింగణవెాని.గోపాల్,తిరుపతి యాదవ్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా టైటిల్‌పై సింధు, లక్ష్య గురి



నింగ్బో (చైనా): భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్, హెచ్.ఎస్.ప్రణయ్‌లు ఆసియా ఛాంపియన్‌షిప్ టైటిల్‌పై గురిపెట్టారు. గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులు పడుతున్న వీరు మళ్లీ గాడినపడాలని భావిస్తున్నారు. మంగళవారం ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఎస్తర్ నురుమి వార్డోయో (ఇండోనేసియా)తో సింధు, ఇంతానన్ రచనోక్ (థాయ్‌లాండ్)తో అనుపమ ఉపాధ్యాయ, ఫాంగ్ జీ (చైనా)తో మాళవిక బాన్సోద్, యూ హాన్ (చైనా)తో ఆకర్షి కశ్యప్ తలపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో లీ చియా హావో (చైనీస్ తైపీ)తో లక్ష్య, గ్వాంగ్ జు లు (చైనా)తో ప్రణయ్, కాంటాఫాన్ (థాయ్‌లాండ్)తో ప్రియాన్షు రజావత్ తమ పోరాటాన్ని ప్రారంభిస్తారు. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో క్వాలిఫయర్ జంటతో గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీ తలపడనుంది. పురుషుల డబుల్స్‌లో పృథ్వీ- సాయి ప్రతీక్, హరిహరన్- రూబన్ కుమార్‌బీ మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్- రుత్వీక శివాని, సతీశ్- ఆద్య, ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో, ఆశిత్- అమృత జోడీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.






# బరిలో శ్రీవల్లి, సహజ

## నేటి నుంచే బిల్లీజీన్ కింగ్ కప్.. న్యూజిలాండ్‌తో తొలి పోరు

పుణె: బిల్లీజీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 టెన్నిస్ టోర్నీకి వేళైంది. ఈ పోటీలు మంగళవారం ఆరంభం కానున్నాయి. తెలుగమ్మాయిలు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, యమలపల్లి సహజ భారత జట్టుకు ఆడుతున్నారు. అంకిత రైనా, వైదేహి చౌదరి, ప్రార్థన జట్టులో ఇతర సభ్యులు. మాయ రాజేశ్వరన్ రిజర్వ్ ప్లేయర్. తొలి పోరులో న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. బలమైన కివీస్‌పై గెలవాలంటే తీవ్రంగా శ్రమించక తప్పదు. ఆతిథ్య భారత్‌తో పాటు కొరియా, చైనీస్ తైపీ, హాంకాంగ్, న్యూజిలాండ్, థాయ్‌లాండ్ ఈ టోర్నీలో ఆడుతున్నాయి. ప్రతి జట్టు మిగిలిన జట్టుతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్-2 జట్లు ప్లేఆఫ్స్ చేరతాయి. గతేడాది కొద్దిలో ప్లేఆఫ్స్ బెర్తును చేజార్చుకున్న భారత్.. ఈసారి అవకాశం వదలకూడదని భావిస్తోంది. 2020లో చివరిగా ప్లేఆఫ్స్ చేరిన భారత్.. లాత్వియా చేతిలో ఓడింది.





# కార్ల్‌సన్‌పై అర్జున్ గెలుపు

## ఫ్రీస్టైల్ గ్రాండ్‌స్లామ్ చెస్

పారిస్: ఫ్రీస్టైల్ గ్రాండ్‌స్లామ్ చెస్ స్టేజ్-2 టోర్నమెంట్లో తొలిరోజు భారత స్టార్ అర్జున్ ఇరిగేశి అదిరే విజయాన్ని అందుకున్నాడు. ఈ టోర్నీ రెండో రౌండ్లో ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)పై ఈ తెలంగాణ కుర్రాడు విజయం సాధించాడు. అంతకుముందు తొలి రౌండ్లో అర్జున్.. ఫాబియానో కరువానా (అమెరికా)ను ఓడించాడు. మూడో రౌండ్లో సహచర ఆటగాడు గుకేశ్.. నాలుగో రౌండ్లో నకమురా (అమెరికా) చేతిలో ఓడిన అతడు.. అయిదో రౌండ్లో ప్రజ్ఞానందతో డ్రా చేసుకుని.. ఆరో రౌండ్లో కీమర్ (జర్మనీ)ని ఓడించాడు. మరోవైపు గుకేశ్‌కు ఒక్క విజయమే (అర్జున్‌పై) దక్కింది. లాగ్రెవ్ (ఫ్రాన్స్)తో డ్రా చేసుకున్న అతడు.. విదిత్ గుజరాతి, కార్ల్‌సన్, కరువానా, నకమురకు తలొంచాడు. ఇంకోవైపు నిపోమ్నియాషి (రష్యా), విదిత్‌పై నెగ్గిన ప్రజ్ఞానంద.. రిచర్డ్ రాపో (హంగేరి), లాగ్రెవ్, కార్ల్‌సన్ చేతిలో ఓడాడు.



# ఇంగ్లాండ్ బోర్డుపై గావస్కర్ మండిపాటు

ముంబయి: పటౌడీ ట్రోఫీని రిటైర్ చేయాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నిర్ణయించడంపై భారత మాజీ కెప్టెన్ గావస్కర్ మండిపడ్డాడు. ఈసీబీ నిర్ణయంలో సున్నితత్వం లోపించిందని అన్నాడు. భారత్-ఇంగ్లాండ్ టెస్టు క్రికెట్‌కు 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా 2007 నుంచి పటౌడీ ట్రోఫీని ఇవ్వడం ఆరంభించారు. ఈ రెండు దేశాల మధ్య ఇంగ్లాండ్‌లో జరిగే టెస్టు సిరీస్ విజేతకు ఈ ట్రోఫీని బహూకరిస్తున్నారు. అయితే ఈ ఏడాది జూన్-జులైలో జరిగే అయిదు టెస్టుల సిరీస్ నుంచి ఈ ట్రోఫీ పేరును మార్చాలని ఈసీబీ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. “ఓ ఆటగాడి పేరుతో ఉన్న ట్రోఫీని రిటైర్ చేయడం గురించి వినడం ఇదే మొదటిసారి. వాళ్లలో సున్నితత్వం పూర్తిగా లోపించిందని చెప్పడానికి ఇది నిదర్శనం. భారత్, ఇంగ్లాండ్‌లో క్రికెట్‌కు పటౌడీ ఎంతో చేశారు. ట్రోఫీకి వేరే ఆటగాళ్ల పేర్లు పెడతారు కావొచ్చు. ఈ విషయంపై ఈసీబీ ఏ భారత ఆటగాణ్ని సంప్రదించినా.. అందుకు అతడు తిరస్కరించాలి”

# మిస్టరీ స్పిన్నర్ల సమరం

కోల్‌కతా: ఐపీఎల్‌లో శని, ఆదివారాల్లో మాత్రమే రెండేసి మ్యాచ్‌లుంటాయి. కానీ మంగళవారం లీగ్‌లో డబుల్ హెడర్ అలరించనుంది. ఆదివారం ఈడెన్‌గార్డెన్స్‌లో జరగాల్సిన కోల్‌కతా, లఖ్‌నవూ మ్యాచ్ శ్రీరామనవమి కారణంగా రెండు రోజులు వాయిదా పడడమే ఇందుక్కారణం. మంగళవారం మధ్యాహ్నం 3.30 నుంచి జరిగే ఈ మ్యాచ్‌లో ఇద్దరు మిస్టరీ స్పిన్నర్ల సమరం ఆసక్తి రేకెత్తిస్తోంది. కోల్‌కతా జట్టులో ఎన్నో ఏళ్లుగా కీలకంగా ఉంటున్న సునీల్ నరైన్, ఈ ఏడాది లఖ్‌నవూ జట్టులో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న దిగ్వేశ్ రాఠి ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ కానున్నారు. బౌలింగ్ చేసే చేతిని వెనక్కి పెట్టి భిన్నమైన శైలితో బౌలింగ్ చేయడం నరైన్‌ను చూసే నేర్చుకున్నాడు దిగ్వేశ్. ఒకేలా బౌలింగ్ చేసే ఈ ఇద్దరు మిస్టరీ స్పిన్నర్లలో మంగళవారం ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి. మరోవైపు వరుస ఓటములతో సతమతమవుతున్న చెన్నై.. ముల్లాన్‌పుర్‌లో ఆతిథ్య పంజాబ్‌ను ఢీకొనబోతోంది. ఈ సీజన్‌ను విజయంతో ఆరంభించిన సీఎస్కే.. తర్వాత హ్యాట్రిక్ ఓటములు చవిచూసింది. పంజాబ్ రెండు వరుస విజయాల తర్వాత గత మ్యాచ్‌లో ఓటమి పాలైంది.

# ముంబయిని ఊరించి..

# బెంగళూరుకే చిక్కింది

## కోహ్లి, రజత్, జితేశ్ మెరుపులు

## తిలక్, హార్దిక్ శ్రమ వృథా

ముంబయి: ఐపీఎల్-18లో ముంబయి ఇండియన్స్ పరాజయ పరంపర ఆగట్లేదు. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులోకి వచ్చినా ముంబయి ఓటమి బాట వీడలేదు. సోమవారం ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 12 పరుగుల తేడాతో బెంగళూరు చేతిలో ఓటమి పాలైంది. మొదట విరాట్ కోహ్లి (67బీ 42 బంతుల్లో 8ఐ4 2ఐ6), రజత్ పాటీదార్ (64బీ 32 బంతుల్లో 5ఐ4, 4ఐ6), జితేశ్ శర్మ (40 నాటౌట్‌బీ 19 బంతుల్లో 2ఐ4, 4ఐ6) మెరుపులతో ఆర్సీబీ 5 వికెట్లకు 221 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం తిలక్ వర్మ (56బీ 29 బంతుల్లో 4ఐ4, 4ఐ6), హార్దిక్ పాండ్య (42బీ 15 బంతుల్లో 3ఐ4, 4ఐ6) ముంబయిని గెలిపించడానికి గట్టిగానే ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్య (4/45), హేజిల్‌వుడ్ (2/37), యశ్ దయాళ్ (2/46) ఆకట్టుకున్నారు.

**ముంబయికి చిక్కినట్లే చిక్కి..:** భారీ ఛేదనలో టాప్‌ఆర్డర్ ముంబయికి బలమైన పునాది వేయలేకపోయింది. ఇంపాక్ట్ ప్లేయర్ రోహిత్ శర్మ (17), రికిల్‌టన్ (17), విల్ జాక్స్ (22), సూర్యకుమార్ (28) ధాటిగానే ఆరంభించినా.. పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయారు. 12 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 99 పరుగులే చేసిన ముంబయి ఓటమి బాటలో సాగింది. కానీ తర్వాతి ఓవర్ నుంచి మ్యాచ్ స్వరూపం మారిపోయింది. అప్పటిదాకా నెమ్మదిగా ఆడుతున్న తిలక్ వర్మ.. సుయాశ్ బౌలింగ్‌లో ఓ సిక్స్, రెండు ఫోర్లు కొట్టి జోరందుకున్నాడు. హేజిల్‌వుడ్ వేసిన 14వ ఓవర్లో హార్దిక్ రెండు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదేశాడు. తర్వాత తన అన్న కృనాల్ బౌలింగ్‌లోనూ హార్దిక్ రెండు సిక్సర్లు అందుకున్నాడు.







కోహ్లి 67

17 ఓవర్లకు 181/4తో ముంబయి విజయానికి చేరువైంది. ఆ జట్టు చివరి 3 ఓవర్లలో 41 పరుగులు చేయాల్సి రాగా.. హార్దిక్, తిలక్‌ల ఊపు చూస్తే అదేం కష్టం కాదనిపించింది. కానీ భువి వేసిన తర్వాతి ఓవర్లో తిలక్ ఔటైపోయాడు. ఈ ఓవర్లో 13 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్ తొలి బంతికే హేజిల్‌వుడ్.. హార్దిక్‌ను ఔట్ చేయడంతో ఆర్సీబీ విజయానికి ద్వారాలు తెరుచుకున్నాయి. చివరి ఓవర్లో 19 పరుగులు అవసరం కాగా.. పేసర్ అందుబాటులో లేకపోవడంతో కృనాల్ బంతి అందుకున్నాడు. అతను 6 పరుగులే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి ఆర్సీబీని గెలిపించాడు.

**కోహ్లి ధనాధన్:** మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు.. రెండో బంతికే విధ్వంసక ఓపెనర్ ఫిల్ సాల్ట్ (4) వికెట్ కోల్పోయినా.. ధాటిగా ఆడే లివింగ్‌స్టన్ (0) డకౌటైనా.. భారీ స్కోరు చేయగలిగింది. వేగంగా ఆడలేకపోతున్నాడన్న విమర్శలకు తెరదించుతూ మరో ఓపెనర్ విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌లో చెలరేగిపోగా.. మూడో స్థానంలో వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. ఆపై కెప్టెన్ రజత్ పాటీదార్, వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ ఇన్నింగ్స్‌కు అదిరే ముగింపునిచ్చారు. తొలి బంతికి ఫోర్ కొట్టిన సాల్ట్‌ను రెండో బంతికి క్లీన్ బౌల్డ్ చేసి బౌల్ట్ (2/57) ముంబయికి శుభారంభాన్నందించాడు. కానీ తర్వాత ఆ జట్టు సంతోషించడానికేమీ లేకపోయింది. పడిక్కల్ వచ్చీ రాగానే భారీ షాట్లతో విరుచుకుపడగా.. కోహ్లి సెం రెచ్చిపోయాడు. గాయం నుంచి కోలుకుని సీజన్లో తొలి మ్యాచ్ ఆడిన బుమ్రాకు కోహ్లి సిక్సర్‌తో స్వాగతం పలికాడు. తర్వాత కూడా దూకుడు కొనసాగించాడు. పడిక్కల్.. దీపక్ చాహర్ వేసిన ఆరో ఓవర్లో 6, 6, 4 బాదేశాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి

ఆర్సీబీ 73/1తో తిరుగులేని స్థితిలో నిలిచింది. తొమ్మిదో ఓవర్లో స్పిన్నర్ పుతుర్.. పడిక్కల్‌ను ఔట్ చేసినా, బెంగళూరు జోరు తగ్గలేదు. విరాట్ సూపర్ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతను 29 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. క్రీజులో కుదురుకోవడానికి కొంత సమయం తీసుకున్న రజత్ పాటీదార్ తర్వాత చెలరేగడంతో 14 ఓవర్లకు ఆర్సీబీ 143/2కు చేరుకుంది. హార్దిక్ (2/45) తర్వాతి ఓవర్లో కోహ్లి, లివింగ్‌స్టన్‌లను ఔట్ చేసి ముంబయికి ఉపశమనాన్నిచ్చాడు.



# పోరాటంతో మొదలు..

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందనున్న పాన్ ఇండియా సినిమా 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమా ఈనెల మూడో వారం నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ తొలి షెడ్యూల్‌లో భాగంగా నానితో పాటు మిగిలిన ప్రధాన తారాగణంపై ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీనికోసం భాగ్యనగరంలోనే ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇది హైదరాబాద్ కేంద్రంగా సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథాంశంతో ముస్తాబు కానుంది. ఇందులో నాని మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో.. వినూత్నమైన లుక్‌తో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 26న థియేటర్లలోకి రానుంది.




# 'పెద్ది'.. తొలి షాట్ అదిరింది!

ఒకే పని సెసేనాకి
ఒకే నాగ బతికేనాకి
ఇంత పెద్ద బతుకెందుకు?
ఏదైనా ఈ నేల మీద
ఉన్నప్పుడే సేసేయాలా
పుడతామా ఏటి... మళ్ళీ
సెప్మీ!" అని అంటున్నారు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. అదేంటో తెలుసుకోవాలంటే.. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. బలమైన నేపథ్యం, చిత్ర బృందంతో రూపొందుతోన్న పెద్ది చిత్రం భారతీయ సినిమాలో ప్రత్యేక చిత్రంగా సెన్సేషన్స్‌కి నాంది పలుకుతోంది. శ్రీ రామ నవమి సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ షాట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేసి సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించటం విశేషం. వచ్చే ఏడాది మార్చి 27న ఈ చిత్రం విడుదల కానుంది!!



# తడాఖా చాటనున్న తమన్నా

తమన్నా తాజా చిత్రం 'ఓదెల 2'. 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో లాంచ్ కానుంది. ఈ చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి "కాంతార" ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు.-రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్, సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ. తారా గణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి!!



# హిందీలోకి మరో తెలుగందం?

వైవిధ్యభరితమైన కథలకు చిరునామాగా నిలుస్తూ.. నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో అలరిస్తూ సినీప్రియుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న తెలుగందం అనన్య నాగళ్ల. 'మల్లేశం', 'వకీల్‌సాబ్' లాంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగులో సత్తా చాటిన ఈ భామ.. ఇప్పుడు హిందీలో తొలి అడుగు వేసేందుకు సిద్ధమవుతోంది. ఏక్తా ఫిలిం ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై హిమ్మత్ లడుమోర్ నిర్మించనున్న నాయికా ప్రాధాన్య చిత్రంలో అనన్య ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దీనికి రాకేశ్ జగ్గి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే మొదలైంది. దీంట్లో అనన్య గిరిజన అమ్మాయిగా డీగ్లామర్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిసింది. ఇది ఈ ఏడాదిలోనే తెరపైకి వచ్చే అవకాశముంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



# రాములమ్మ బిడ్డకు రాములోరి దీవెనలు

నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/o వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 18న రిలీజ్ కానుంది. శ్రీరామనవమి కానుకగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు!!

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,